ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 12.09.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజల ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సంస్కరణలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు.

2. మహిళలను కేవలం రుణాలు తీసుకునే లబ్ధిదారులుగానే కాకుండా ఆర్థికవేత్తలుగా, ఆస్తుల యజమానులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మహిళా సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు.

3. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తెలంగాణ భవన్‌లో ఇవాళ మాక్ అసెంబ్లీ నిర్వహించారు.

4. రాష్ట్రంలో ఈ రోజు, రేపు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

-------------------------------------

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ప్రజల ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సంస్కరణలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. 22ఏ నిషేధిత భూములపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో కంటే ఇప్పుడే తక్కువ భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయనన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 22ఏ భూముల సమస్యలను పరిష్కరిస్తోందని చెప్పారు. గత పాలకులు ధరణి పోర్టల్‌ను వాడుకొని

లక్షలాది ఎకరాల భూక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ధరణిలోని లోపాల వల్ల ఐదు లక్షలకు పైగా వచ్చిన దరఖాస్తులను తమ ప్రభుత్వం పరిష్కరించిందని పేర్కొన్నారు.

**బైట్ – శ్రీనివాస్ రెడ్డి**

125 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో సమగ్ర భూసర్వే చేపట్టామని, పైలట్ ప్రాజెక్ట్ కింద జిల్లాల్లోని గ్రామాల్లో సర్వే పూర్తి చేసి రైతులకు పాస్‌పుస్తకాలు అందజేస్తున్నామని వెల్లడించారు. వచ్చే ఏడాదిన్నరలోపు రాష్ట్రవ్యాప్తంగా భూసర్వే పూర్తి చేస్తామన్నారు. భూభారతి చట్టంలో మాడ్యూళ్లను 80 నుంచి 5కి తగ్గించి రైతులకు ఇబ్బందులు తగ్గించామని మంత్రి స్పష్టం చేశారు.

**డెస్క్**

---------------------------------

**సీతక్క**

రాష్ట్రంలో మహిళలను కేవలం రుణాలు తీసుకునే లబ్ధిదారులుగానే కాకుండా ఆర్థికవేత్తలుగా, ఆస్తుల యజమానులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మహిళా సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు 'ఇందిరా మహిళా శక్తి' పథకం ఒక కొత్త ఆర్థిక నమూనాగా నిలుస్తోందని ఆమె తెలిపారు. ఇప్పటివరకు మహిళా సంఘాలకు 70 వేల కోట్ల రూపాయిల రుణాలు అందజేశామని, 1,903 కోట్ల వడ్డీ రాయితీని విడుదల చేశామని మంత్రి వెల్లడించారు. దీనిద్వారా 16 లక్షల సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని చెప్పారు. మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దామని, ఆర్టీసీ ద్వారా ఒక్కో బస్సుకు నెలకు 70 వేల ఆదాయం లభిస్తోందని పేర్కొన్నారు. శిల్పారామం సమీపంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి బజార్ ద్వారా ఇప్పటివరకు 10 కోట్లకు పైగా వ్యాపారం జరిగిందన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్లు, ఇందిరా క్యాంటిన్ల నిర్వహణతో పాటు త్వరలోనే మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోదాముల నిర్వహణను కూడా అప్పగిస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

**ఎంఎస్ఎం**

--------------------------------

**శ్రీధర్ బాబు**

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలతో కూడిన క్యూర్ పరిధిని ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా చట్టం తీసుకొస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. 2090 లైడర్ సర్వే సెంబర్ లో ఇళ్లు, చెరువుల త్రిడి మ్యాపింగ్ చేపట్టినట్లు ఆయన చెప్పారు. వ్యాపార రుణాల మంజూరు విషయంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు వివిధ చట్టాలకు సవరణలు తెస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. సవరించిన నిబంధనలపై కలెక్టర్లకు, వ్యాపారులకు విస్తృత అవగాహన కల్పిస్తామని ఆయన ఈ రోజు శాసనసభలో చెప్పారు.

**ఎంఎస్ఎం**

-------------------------------

**పాల్వాయి హరీశ్ బాబు**

హైదరాబాద్ నగర ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా మూడు కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఆరోపించారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ... క్యూర్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూర్ బిల్లు, కార్పొరేటర్ల హక్కులను హరిస్తుందని, పాలకవర్గాలు ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోతాయని అన్నారు. మేయర్లు, కార్పొరేటర్లకు పరిమిత అధికారాలు ఉంటాయని చెప్పారు. హైడ్రా రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. హైడ్రా ప్రత్యేక పోలీసు స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని పాల్వాయి హరీష్ విమర్శించారు.

**డెస్క్**

----------------------------

**రాజాసింగ్**

హైదరాబాద్ అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై నగర ఎమ్మెల్యేలతో వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పనిచేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రజాప్రతినిధుల గౌరవంపై చర్చించాలని ఆయన శాసస సభలో కోరారు.

డెస్క్

-------------------------------

**వినాయక చవితి**

రాష్ట్రవ్యాప్తంగా ఎల్లుండి  ప్రారంభమయ్యే గణపతి నవరాత్రులకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. హైదరాబాద్ ఖైరతాబాద్ లోని వినాయకుడి తొలుపూజకు రావాల్సిందింగా నిర్వాహకులు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు అహ్వాన పత్రికను అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ గణేశ్ ఉత్సవాల ఏర్పాట్లపై శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎల్లుండి గణపతి నవరాత్రుల ప్రారంభాన్ని పురస్కరించుకొని  హైదరాబాద్ లోని ఖైరాతాబాద్ పరిధిలో   నేటి నుంచి   ఈనెల 24వ తేదీ వరకు   ప్రతి ఆంక్షలు అమలులో ఉంటాయని పోలీసులు చెప్పారు.

డెస్క్

---------------------------

**రామ్మోహన్ నాయుడు**

డ్రోన్ వ్యవస్థ బలోపేతానికి ఐఐటీ హైదరాబాద్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. సాంకేతిక, నాలెడ్జ్ భాగస్వామిగా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించనుంది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఐఐటీ డైరెక్టర్ బి.ఎస్. మూర్తి ఈ ఒప్పందంపై ఈరోజు సంతకాలు చేశారు. ‘టీ-హాన్’ ద్వారా ఏఐ, మెషిన్ లెర్నింగ్ సాంకేతికతను

అందిస్తారు. డ్రోన్ రంగానికి ప్రభుత్వ-పరిశ్రమల భాగస్వామ్యం అవసరమని ఈ సందర్భంగా డైరెక్టర్ చెప్పారు.

**పీటీసీ - సంగారెడ్డి**

------------------------------

**బీఆర్ఎస్...మాక్ అసెంబ్లీ**

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యేలు తమ పార్టీ కార్యాలయం  తెలంగాణ భవన్‌లో ఇవాళ మాక్ అసెంబ్లీ నిర్వహించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సభాపతిగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రిగా, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్ మంత్రులుగా వ్యవహరిస్తున్న  ఈ సమావేశంలో  ఫీజు రీయింబర్‌స్‌మెంట్,  22ఏ అంశం, నీటి పంపకాలు, కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన, హామీలపై చర్చించారుశాసన సభా వ్యవహారాలను అడ్డుకోవడంతో బీఆర్ఎస్ సభ్యులను ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేస్తున్నట్టు శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే.

**డెస్క్**

---------------------------------

**డీకే అరుణ**

తెలంగాణ విమోచన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండలం అప్పంపల్లిలో అమరవీరుల స్థూపానికి ఎంపీ డీకే అరుణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడూత... 1947లో రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి 11 మంది అమరులయ్యారని, సెప్టెంబర్ 17న సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.

**బైట్ – డీకే అరుణ**

**పీటీసీ, మహబుబ్ నగర్**

---------------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో ఈ రోజు, రేపు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఒడిశా దక్షిణ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా, ఉమ్మడి ఆదిలాబాద్, ములుగు,మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మిగతా జిల్లాల్లో ఒక మోస్తరు వానలు పడతాయని వివరించింది. కాగా, ఇవాళ పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 24 గంటల్లో విస్తృతంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్తూ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో గత 24 గంటల్లో రాష్ట్రంలోనే అత్యధిక వర్షం 62.3 మిల్లీమీటర్లు నమోదయింది.

**పీఎస్**

------------------------------

**చేయూత దరఖాస్తులు**

రాష్ట్రంలో చేయూత పింఛన్ దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ వరకు వరకు పొడిగించింది. ధ్రువీకరణ పత్రాలు పొందడంలో జాప్యం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ధ్రువీకరణ పత్రాలతో నిమిత్తం లేకుండా మొదట దరఖాస్తులు సమర్పించి, పరిశీలన సమయంలో వాటిని అందచేయాలని ప్రభుత్వం సూచించింది.

**డెస్క్**

---------------------------------

**సిరిసిల్ల**

చిన్న వివాదాలను పెద్దవిగా చేసుకుని నష్టపోకుండా లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ కోరారు. జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను ఆమె ఈరోజు ప్రారంభించారు.

**బైట్ - పి.నీరజ**

**పీటీసీ, సిరిసిల్లా**

-----------------------------

**రామ చందర్ రావు**

బీఆర్ఎస్ హయాంలో ఫీజు రీయింబర్స్ మెంట్ పై బీజేపీ మాట్లాడటం లేదనడం తప్పని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 2017లోనే మండలిలో తాను ఈ అంశంపై మాట్లాడానని, అందుకు రికార్డులు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో  5 వేల కోట్ల రూపాయలు ఉన్న బకాయిలు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చా 15 వేల కోట్లకు చేరిందని ఆరోపించారు.

**డెస్క్**

----------------------------

**మంత్రి వివేక్**

పాలిటెక్నిక్‌ల ఫీజులపై జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని, విద్యార్థులపై అదనపు భారం మోపబోమని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. స్కిల్ వర్సిటీ పరిధిలోకి తెచ్చినా లెక్చరర్ల ఉద్యోగ హోదా మారదని స్పష్టం చేశారు. విద్యార్థులకు రూ.2 వేల స్టైపెండ్ ఇస్తామని గుర్తుచేశారు.

**డెస్క్**

-----------------------------------

**జనగాం**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను సెప్టెంబర్ 14లోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ జా తెలిపారు. 19న తుది జాబితా, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు.

**జనగాం పీటీసీ**

---------------------------

**వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 14 నుంచి 23 వరకు వినాయక నవరాత్రులు జరగనున్నాయి. ఆలయ అభివృద్ధి పనుల వల్ల ప్రధాన ఆలయంలో పూజలు ఏకాంతంగా నిర్వహిస్తామని, భక్తుల కోసం భీమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక మండపం ఏర్పాటు చేస్తున్నామని ఈవో రమాదేవి తెలిపారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-----------------------------

**శాసన మండలి**

రాష్ట్రాన్ని క్రీడాశక్తిగా తీర్చిదిద్దుతామని, క్రీడలను విద్యతో అనుసంధానం చేసి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తామని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యూకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన ఈరోజు శాసన మండలిలో చెప్పారు.

**ఎంఎస్ఎం**

----------------------------